

సమ్మేళనానికి ఆహ్వానం

నరసరావుపేట ఈస్ట్: జేఎన్‌టీయూ-ఎన్ ఇంజినీరింగ్ కళాశాలలో 27 నుంచి వచ్చే నెల 13 వరకు నిర్వహించనున్న సాంకేతిక సమ్మేళనం పోస్టర్లను శనివారం వైస్ చాన్స్‌లర్ జీవీఆర్ ప్రసాదరావు ఆవిష్కరించారు.



మల్లిఖార్జునుడి సేవలో....

రెంటచింతల: స్థానిక గంగా భ్రమరాంబా మల్లిఖార్జున స్వామి వారిని ఏపీ జెన్‌కో ఎండీ శ్రీధర్ శనివారం దర్శించుకున్నారు. దేవాలయ అభివృద్ధిపై పలువురు ఆయనతో మాట్లాడారు.



బాపట్లలో కొవ్వొత్తుల వెలుగులు

బాపట్ల అర్బన్: జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో ఎర్త్ అవర్ కార్యక్రమం శనివారం సాయంత్రం 3.30 నుంచి రాత్రి 7:30 గంటల వరకు నిర్వహించారు.



న్యూస్‌రీల్

మహిళల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి

గుంటూరు వెస్ట్: గ్రామస్థాయి నుంచి మహిళలు, చిన్నారుల ఆరోగ్యంపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో అధికారుల సమావేశం శనివారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణులు, బాలికల్లో రక్తహీనతను గుర్తించి పౌష్టికాహారం, మందులు అందించాలని చెప్పారు. ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు ఎత్తు, బరువును గుర్తించాలని కోరారు. బడిమానేసిన 566 పిల్లలను ఇప్పటికే చేర్పించారని మిగిలిన వారినీ గుర్తించి చేర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న పోషణ ఆహారాన్ని తీసుకునేందుకు 5694 మంది అంగీకరించారన్నారు. వీరిలో 3,600 తీసుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయని చెప్పారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెల్ ద్వారా లక్ష్యాలు అధిగమించని అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షించాలని చెప్పారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ శ్రావణ్ బాబు, డీఈఓ శైలజ, సీపీఓ ఉషశ్రీ, ఐసీడీఎస్ పీడీ మనోరంజని పాల్గొన్నారు.

28న కలెక్టర్స్ క్రికెట్ ట్రోఫీ టోర్నమెంట్

నరసరావుపేట ఈస్ట్: పల్నాడు జిల్లా ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు ఈనెల 28 తేదీ నుంచి కలెక్టర్స్ క్రికెట్ ట్రోఫీ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్టు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ సీఈఓ ఎస్.పల్లవి, డీఎస్ఏ స్టేడియం చీఫ్ కోచ్ సి.హెచ్.శ్రీనివాసరావు శనివారం తెలిపారు. జిల్లా పరిధిలోని ఏడు నియోజకవర్గాల నుంచి ఏడు టీంలను ఎంపిక చేసి టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్టు వివరించారు. ఇందులో భాగంగా నరసరావుపేట నియోజకవర్గ స్థాయి టీం ఎంపికలు ఈనెల 26వ తేదీ ఆదివారం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆసక్తి గల క్రికెట్ క్రీడాకారులు ఎంపిక పోటీలో పాల్గొనాలని కోరారు.

ఇంటర్ పరీక్షల్లో ముగ్గురు డీబార్

బాపట్ల అర్బన్: ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫిజిక్స్ పరీక్షల్లో ముగ్గురు విద్యార్థులు డీబార్ అయ్యారు. మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన వీరిని అధికారులు గుర్తించారు. శనివారం జిల్లా వ్యాప్తంగా 34 కేంద్రాల్లో ఇంటర్ ఫిజిక్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా ఒకేషనల్ ఎడ్యుకేషన్ అధికారి కె.ఆంజనేయులు తెలిపారు. మొత్తం 10,321 మంది విద్యార్థులకుగాను 9,786 మంది పరీక్షకు హాజరైనట్లు వెల్లడించారు. 535 మంది గైర్హాజరవడంతో 94.82 హాజరు నమోదైనట్లు తెలిపారు. ఆర్జేడీ, డీవీఈవో, డీఈసీ, హెచ్‌పీసీ అధికారులు ఎనిమిది సెంటర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు 9 కేంద్రాలు, సిట్టింగ్ స్క్వాడ్ అధికారులు నాలుగు సెంటర్లను తనిఖీ చేశారు. తాము వేటపాలెం, చీరాలలోని నాలుగు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయగా ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. చెరుకుపల్లి మండలం పొన్నపల్లిలోని గీతం జూనియర్ కాలేజీలో ముగ్గురు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడుతుండగా పట్టుకున్నామని, వారిని డీబార్ చేశామని వెల్లడించారు.

మహిళల ధైర్యం జగనన్నే!

- వైఎస్సార్ ఆసరా ద్వారా అప్పుల్లేని జీవితాలు
- చేయూత ద్వారా సొంతంగా వ్యాపారాలు
- మహిళా సాధికారత సారథి సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి
- మంత్రి విడదల రజిని



చెక్కు పంపిణీ చేస్తున్న మంత్రి విడదల రజిని, జెడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, ఎమ్మెల్యే నంబూరు, కలెక్టర్

చిలకలూరిపేట: రాష్ట్రంలో మహిళల ధైర్యం జగనన్నే అని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని వెల్లడించారు. వైఎస్సార్ ఆసరా పల్నాడు జిల్లాస్థాయి కార్యక్రమాన్ని చిలకలూరిపేట పట్టణంలోని నన్నపనేని వెంకటరత్నం కన్వెన్షన్ హాలులో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి విడదల రజిని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రజిని మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా అనేది ఎంతో ప్రతిష్టాత్మక కార్యక్రమమని, మహిళలందరి డ్వాక్రా రుణాలను మాఫీ చేసే గొప్ప పథకం ఇదేనని గుర్తు చేశారు. నాలుగు విడతల్లో రుణాలు మాఫీ చేస్తానని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మూడో ఏడాది రుణ మాఫీ నగదును మహిళల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నారని చెప్పారు.

ఒక్క పల్నాడు జిల్లాకే మూడో విడత ఆసరా కింద 5,851 సంఘాలకు సంబంధించిన 55,952 మంది సభ్యులకు రూ.45.39 కోట్లు నిధులను జగనన్న విడుదల చేశారని వెల్లడించారు. మూడేళ్ల కాలానికి రూ.191 కోట్లను అందించిన ఘనత జగనన్నదే అన్నారు. రాష్ట్రంలో మహిళలు వైఎస్సార్ ఆసరా ద్వారా అప్పులు తీర్చుకోగలుతున్నారన్నారు. వైఎస్సార్ చేయూత లాంటి పథకాల ద్వారా సొంతగా వ్యాపారాలు చేస్తున్నారని తెలిపారు. ఇలా రాష్ట్రంలో మహిళలకు నిజమైన స్వాతంత్ర్యాన్ని జగనన్న తీసుకువచ్చారని వెల్లడించారు. ఇలాంటి జగనన్నకు మహిళలంతా ఎప్పుడు తోడుగా ఉండాలని ఆకాంక్షించారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు గత ఎన్నికల సమయంలో డ్వాక్రా మహిళల రుణాలన్నీ మాఫీ చేస్తానని హామీ ఇచ్చి నమ్మక ద్రోహం చేశారని మండి పడ్డారు. గత పాలనలో డ్వాక్రా మహిళలకు జరిగిన అన్యాయం చూశామని, జగనన్న ప్రభుత్వంలో మహిళలకు జరుగుతున్న మేలు చూస్తున్నామని వెల్లడించారు.

మహిళలకు రూ.2.25 లక్షల కోట్ల లబ్ధి



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మంత్రి

చిలకలూరిపేట: వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల కాలంలోనే ఏకంగా రూ.2.25 లక్షల కోట్ల విలువైన సంక్షేమాన్ని మహిళలకు అందించిందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పేదలకు రూ.2.25 లక్షల కోట్ల విలువైన లబ్ధిని చేకూరిస్తే, అందులో రూ.1.41 లక్షల కోట్లు నేరుగా డీబీటీ పద్ధతిలో మహిళల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. మహిళలకు ఈ స్థాయిలో గతంలో ఏ ప్రభుత్వాలు కూడా ఇంత లబ్ధి చేకూర్చలేదని చెప్పారు. ఈ సందర్భంగా నిరుపేద మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ హెనీ క్రిస్టినా, పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొన్నారు.

సంతోషంగా మహిళలు: జెడ్పీ చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా

జెడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా మాట్లాడుతూ జగనన్న పాలనలో రాష్ట్రంలో ప్రతిమహిళా ఆనందంగా జీవిస్తోందని చెప్పారు.పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయ సహకారాలను మహిళలు అందిపుచ్చుకుని అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ పాదయాత్రలో మహిళలకు ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని చెప్పారు. డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ బాలునాయక్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైస్ చైర్మన్లు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యే ప్రభుత్వ లక్ష్యం

- అందుకోసమే అత్యుత్తమ పథకాల నిర్వహణ
- విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్



కారెంపూడిలో 8వ తరగతి విద్యార్థులను అభినందిస్తున్న ప్రవీణ్ ప్రకాష్

కారెంపూడి: నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడానికి ప్రభుత్వం అత్యుత్తమ పథకాలు చేపట్టిందని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ వెల్లడించారు. మండలంలోని మిరియాల గ్రామంలోగల జెడ్పీ హైస్కూల్‌ను ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ నాడు నేడు కింద జరుగుతున్న పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి రూపొందించిన పథకాల అమలుకు మంచి ఫండింగ్ కూడా ఉందనీ, వాటిని మనసా వాచా కర్మేణ బెస్ట్‌గా అమలు చేసి బెస్ట్ షో కనబర్చాలని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ పిలుపునిచ్చారు.

విద్యార్థులు రెండు సెక్షన్లలో నేలపై కూర్చోవడాన్ని గమనించి సంబంధిత అధికారులపై తీవ్ర స్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. నాడు నేడు పనుల్లో ఫస్ట్ ప్రయార్టీ క్లాస్ రూంలకు ఇవ్వాలని అధికారులకు క్లాస్ తీసుకున్నారు. వెంటనే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నాడు నేడు అమలులో భాగస్వాములుగా ఉన్న అన్ని శాఖల అధికారులను లైన్‌లోకి తీసుకుని దీనిపై వారికి కూడా స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. విద్యార్థులు రోజూ 8 గంటల పాటు కూర్చుని విద్యాభ్యాసం చేసేందుకు అనువైన ఆహ్లాదకరమైన అన్ని సౌకర్యాలు క్లాస్ రూమ్‌లో ఉండాలని ఆదేశించారు. రెండవ ప్రాధాన్యత టాయిలెట్స్‌కు ఇవ్వాలని ఆ తర్వాత ఇతర అభివృద్ధి పనులు చేయాలని ఆదేశించారు. పనులు నిర్లక్ష్యంగా చేస్తే ఇంటికి పంపుతానని తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

అభ్యసనా సామర్థ్యాలు భేష్

మిరియాల జెడ్పీ హైస్కూల్లో 8వ తరగతి విద్యార్థుల క్లాస్ రూంకు వెళ్లి 'ది బాండ్ ఆఫ్ లవ్ ఇంగ్లిష్ పాఠ్యాంశంలో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరీక్షించారు. అన్ని వర్క్‌బుక్స్‌ను స్వయంగా ఆయనే సేకరించి పరిశీలించారు. మంచిగా ఉండడంతో ఇంగ్లిష్ టీచర్ జీవీఎల్ నరసింహా రావును విద్యార్థులను అభినందించారు. అనంతరం ప్రైమరీ స్కూలుకు వెళ్లి అక్కడ 4వ తరగతి విద్యార్థులకు అందుతున్న బోధనను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జగనన్న గోరుముద్ద పథకం కింద విద్యార్థులకు అందుతున్న భోజనాన్ని పరిశీలించారు. ఆర్‌జేడీ సుబ్బారావు, పల్నాడు జిల్లా డీఈఓ కె.సామ్యేలు, సత్తెనపల్లి డిప్యూటీ డీఈఓ ఎ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, కారెంపూడి, గురజాల ఎంఈఓలు వి.నాగయ్య, ఎస్వీఆర్ ప్రసాద్ మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా నాడు-నేడు

గురజాల: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నాడు-నేడు పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఆ పథకాన్ని దుర్వినియోగం చేయకుండా విద్యార్థులకు సద్వినియోగపరచే విధంగా చూడాలని ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ సూచించారు. మండల పరిధిలోని చర్లగుడిపాడు, మాడుగుల గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని, నాడు-నేడు పనులు ద్వారా చేసిన పనులను పరిశీలించారు. నాడు-నేడు పథకం ద్వారా చేపట్టిన పనులకు రాష్ట్ర ప్రభుత్వంకు మంచి పేరు ప్రఖ్యాతలు వచ్చినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులతో కొంతసేపు ముచ్చటించారు. పలు పుస్తకాల్లో ఉన్న ప్రశ్నలను చిన్నారులను అడిగి సమాధానం తెలుసుకున్నారు. చిన్నారులు మేథస్సు బాగుందని ఉపాధ్యాయులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆర్జేడీ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

సమర్థంగా లింగ నిర్ధారణ చట్టం

జిల్లా వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



వైద్యాధికారులతో జిల్లా కలెక్టర్ శివశంకర్

నరసరావుపేట: పల్నాడు జిల్లాలో లింగ నిర్ధారణ చట్టం-1994ను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఎల్. శివశంకర్ వైద్యాధికారులను ఆదేశించారు. లింగ నిర్ధారణ చట్టం కింద నూతనంగా మూడు ఆసుపత్రులకు అనుమతులు ఇచ్చామని, ఏడు ఆసుపత్రులకు రెన్యువల్స్, పది ఆసుపత్రులకు మార్పులను అనుమతించడం జరిగిందన్నారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లో అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ, జిల్లాస్థాయి అడ్వైజరీ కమిటీ సంయుక్త సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ చట్టం పరిధిని ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. లింగ నిర్ధారణ చేయటమనేది చట్టరీత్యా నేరమని, చేసినట్లు తెలిస్తే చట్టపరిధిలో శిక్షార్హులవుతారని హెచ్చరించారు.

జిల్లాలో ఇప్పటి వరకు 146 ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రులు లింగ నిర్ధారణ చట్టం పరిధి కింద అనుమతులు ఇవ్వబడ్డాయని, త్వరలో వీరందరితో కలిపి ఒక అవగాహన సమావేశం ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. కమిటీ సభ్యులైన జిల్లా అదనపు అడ్మిన్ ఎస్పీ జి. బిందుమాధవ్, రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధి డాక్టర్ ఎం.వసంత కిరణ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.శోభారాణి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బి.గీతాంజలి, జిల్లా ప్రభుత్వ వైద్యశాలల పర్యవేక్షణాధికారి డాక్టర్ బి.వి.రంగారావు, డాక్టర్ జి గిరిరాజు, డాక్టర్ ఏ శోభారాణి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పాల్గొన్నారు.

ఉద్యోగం పేరిట దోపిడీ

డబ్బులు తిరిగి ఇవ్వమన్నందుకు దాడి

తెనాలిరూరల్: ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని యువకులకు మాయ మాటలు చెప్పి ఓ మోసగాడు రూ. ఎనిమిది లక్షలు దండుకున్నాడు. రెండేళ్లవుతున్నా ఉద్యోగం ఊసే లేకపోవడంతో ప్రశ్నించిన యువకులపై కర్రతో దాడి చేసి తీవ్రంగా గాయపర్చాడు. బాధితుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పల్నాడు జిల్లా వినుకొండకు చెందిన యువకులు బ్రహ్మారాజు, నాసరయ్యలు డిగ్రీ పూర్తి చేశారు. వలంటీర్లుగా పని చేసిన వీరికి బ్రహ్మరాజు బాబాయి ద్వారా గుంటూరు జిల్లా నిజాంపట్నంకు చెందిన డి. నాగరాజు (ప్రస్తుతం తెనాలి చినరావూరులో నివాసం) పరిచయమయ్యాడు. తాను ఓ రాజ్యసభ సభ్యుడి పీఏనని, ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని యువకులకు నమ్మబలికాడు. అతని మాటలు నమ్మిన ఇద్దరూ చెరో రూ. నాలుగు లక్షల చొప్పున నాగరాజుకు 2021లో ఇచ్చారు. ఉద్యోగం సంగతి అడుగితే దాటేస్తూ వచ్చాడు. శనివారం సాయంత్రం తెనాలికి వచ్చిన బాధిత యువకులు తమకు డబ్బుతిరిగి ఇచ్చేయమని ఫోనులో కోరారు.

చినరావూరు రైల్వే స్టేషన్ శివారుకు వీరిని పిలిపించిన నాగరాజు, తననే డబ్బు అడుగుతారా అంటూ సుమారు 15 మంది యువకులను కర్రలు, కత్తులతో వెంటేసుకొచ్చి బాధిత యువకులపై దాడి చేశాడు. కర్ర తాకిడిని తృటిలో తప్పించుకున్న నాసరయ్య డయల్ 100, 108కు ఫోన్ చేయగా అంబులెన్సు రావడంతో తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లారు. అక్కడ ఇద్దరూ చికిత్స పొందుతూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు విచారిస్తున్నారు.

నిబంధనల అతిక్రమణపై కేసు



తనిఖీల్లో పాల్గొన్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

చిలకలూరిపేట టౌన్: ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి భవనాలు, గోదాములు నిర్మించిన వాటిని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీలు చేశారు. చిలకలూరిపేట మండలంలోని బొప్పూడి గ్రామంలోని మిట్టపల్లి పొగాకు గోదాముతో పాటు పట్టణంలోని సుభాని నగర్, గాంధీపేట, పాతసంత తదితర ప్రాంతాల్లోని హాస్పిటల్, స్కూల్, అపార్ట్‌మెంట్లను క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించినట్లు నిర్ధారించిన అధికారుల బృందం ఆయా భవనాల యజమానులు ఐదుగురిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో వారు ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నుల్ని సైతం సక్రమంగా కట్టడం లేదని తేలినట్లు అధికారులు వెల్లడించారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ శ్రీహరిరావు, జీఎస్టీ అధికారి మల్లిఖార్జునరెడ్డి, కార్మికశాఖ సహాయ అధికారి కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

నిమ్మకాయల ధరలు



తెనాలిటౌన్: తెనాలి మార్కెట్‌యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.7,000, గరిష్ట ధర రూ.9,000, మోడల్ ధర రూ.8,000 వరకు పలికింది.

మెరిసిన 'కళల కాణాచి'



బహుమతి ప్రదానోత్సవ సభలో మాట్లాడుతున్న సాయిమాధవ్ బుర్రా. పక్కన ఎంఎస్ చౌదరి. తనికెళ్ల భరణి, నటీనటులు

- రాష్ట్రస్థాయి పరిషత్ పోటీల్లో అంధస్వరం నాటికకు ప్రథమ బహుమతి
- పారితోషికంగా రూ.3 లక్షల నగదు బహూకరణ
- ఉత్తమ ప్రదర్శనతోపాటు రచన, దర్శకత్వం
- 'సాంఘికం'లో తెనాలికి 50 ఏళ్ల తర్వాత దక్కిన గౌరవం

తెనాలి: తెనాలికి చెందిన సాహితీ, సాంస్కృతిక సంస్థ కళల కాణాచి పాల్గొన్న తొలి పరిషత్ పోటీల్లోనే ప్రదర్శించిన సాంఘిక నాటికకు ఉత్తమ ప్రదర్శన, ఉత్తమ రచన, ఉత్తమ దర్శకత్వం బహుమతులతో జయకేతనం ఎగురవేసింది. ప్రథమ బహుమతి కింద భారీనగదు మొత్తం రూ.3 లక్షల నగదును వ్యవస్థాపకుడు, ప్రసిద్ధ సినీ మాటల రచయిత సాయి మాధవ్ బుర్రా, దర్శకుడు డాక్టర్ ఎంఎస్ చౌదరి, నటీనట బృందం స్వీకరించింది. గోదావరి జిల్లాలోని రావులపాలెంలో సీఆర్‌సీ కాటన్ కళాపరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సాంఘిక నాటికల పోటీలను నిర్వహించారు. ప్రముఖ సినీనటుడు, రచయిత, దర్శకుడు తనికెళ్ల భరణి గౌరవ అధ్యక్షుడిగా ఉన్న పరిషత్ నిర్వహించిన ఈ పోటీల్లో పోటీలకు దేశంలో మరెక్కడా లేనివిధంగా ప్రథమ బహుమతి రూ.3 లక్షలు, ద్వితీయానికి రూ.2 లక్షలు, తృతీయానికి రూ.లక్ష నగదును ప్రకటించారు. వీణా అవార్డ్స్ పేరుతో రాష్ట్రస్థాయి సాంఘిక నాటిక, పద్యనాటక పోటీలను నిర్వహిస్తున్న కళల కాణాచి సంస్థ, తొలిసారిగా రావులపాలెం పరిషత్ పోటీల్లో పాల్గొంది. డాక్టర్ సాయిమాధవ్ బుర్రా సమర్పణలో 'అంధస్వరం' అనే డాక్టర్ ఎం.ఎస్. చౌదరి రచించిన నాటికను ఆయన దర్శకత్వంలోనే పోటీల్లో ప్రదర్శించారు. మానవతతో వ్యవహరించాల్సిన మనిషి మృగంలా ప్రవర్తిస్తున్న దుష్టాంతాలు నేటి సమాజంలో అనేకం... ముఖ్యంగా మహిళల పట్ల.

అంధస్వరం నాటికకు ఇదే ఇతివృత్తం. కలల కాణాచి, తెనాలి సమాజం రాష్ట్రస్థాయి పరిషత్ పోటీల్లో తొలిసారిగా ప్రదర్శించిన ఈ నాటికకు ఉత్తమ ప్రదర్శన, రచన, దర్శకత్వం బహుమతులు లభించం విశేషం. ఉత్తమ ప్రదర్శన కింద రూ.3 లక్షల పరితోషికాన్ని సినీనటుడు తనికెళ్ల భరణి, శుభలేఖ సుధాకర్, నిర్వాహకుల చేతుల మీదుగా శుక్రవారం రాత్రి రావులపాలెంలో సాయిమాధవ్, ఎంఎస్ చౌదరి స్వీకరించారు. పద్యనాటక పోటీల్లో తెనాలి సమాజాలు నంది నాటకాలతో సహా అనేక పరిషత్తుల్లో బహుమతులు పొందుతున్నా, సాంఘిక నాటికల విభాగంలో రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతిని గెలుచుకోవటం యాభై ఏళ్ల తర్వాత ఇదే ప్రథమమని కళల కాణాచి బృందం ఆనందం వ్యక్తంచేసింది.

మహిళలకు అండగా వైఎస్సార్ ఆసరా

మంత్రి అంబటి రాంబాబు

నకరికల్లు: ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకున్నా అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. వరుసగా మూడో ఏడాది వైఎస్సార్ ఆసరా కింద నగదు పంపిణీ కార్యక్రమాన్ని మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ నకరికల్లు మండలంలోని 1053 సంఘాలకు రూ.8.49కోట్ల లబ్ధి చేకూరిందని అన్నారు. వైఎస్సార్ ఆసరా నాలుగు విడతల్లో కలిపి సుమారు రూ.25వేల కోట్లు డ్వాక్రా అక్కచెల్లెమ్మల కోసం మంజూరు చేశారని అన్నారు. పేదోడి సొంతింటి కల నెరవేర్చేందుకు 30లక్షల ఇళ్లస్థలాలు మంజూరు చేసి చరిత్ర సృష్టించామని అన్నారు. ఎమ్మెల్సీ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ 17 గెలిస్తే టీడీపీ కేవలం నాలుగు మాత్రమే గెలిచిందని, దీన్నిబట్టి ఎవరికి ప్రజల అండదండలు ఉన్నాయో స్పష్టమైందన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బి.బాలూనాయక్, జెడ్పీటీసీ సభ్యుడు జూనెబోయిన హరీష్, వైస్ ఎంపీపీ మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ పరసా అంజమ్మ, ఎంపీడీఓ బండి శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ ఎస్.సురేష్, ఏపీఎం సునీత, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు చెక్కు అందజేస్తున్న మంత్రి అంబటి రాంబాబు

2024 ఎన్నికల్లోనూ గెలుపు మనదే

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన 21 ఎమ్మెల్సీ స్థానాల్లో 17 ఎమ్మెల్సీ స్థానాలను వైఎస్సార్ సీపీ గెల్చుకుందని, వీటిలో నాలుగు ఓడిపోయినంత మాత్రాన పార్టీ శ్రేణులు బాధపడి అధైర్యపడాల్సిన పనిలేదని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలనేవి ప్రత్యేకంగా జరిగేవని, సాధారణ ఎన్నికలతో వాటిని పోల్చలేమని చెప్పారు. వైఎస్సార్ సీపీ ప్రజల్లో ఉందని, ప్రజలకు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని వివరించారు. ఓటర్లు అందరూ పార్టీ వైపే ఉన్నారని, వచ్చే 2024 ఎన్నికల్లో గెలిచి మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావటం ఖాయమని చెప్పారు. ఇద్దరు, ముగ్గురి తీరు, ప్రవర్తనా బాగాలేకపోవటంతో వచ్చే ఎన్నికల్లో సీట్లు లేవని ముందుగానే తెలియచేయటంతో అసంతృప్తికి గురైన వారిని చంద్రబాబు కోట్లు చెల్లించి తనవైపునకు ఓట్లు వేయించుకున్నాడని ఆరోపించారు. సీఎం జగన్ నిజమైన హీరో అన్నారు. ఎన్నికలకు ముందు మీకు సీట్లు లేవంటూ చెప్పిన ధైర్యశాలి అన్నారు. చంద్రబాబులాగా మాయమాటలు చెప్పటం జగన్‌కు తెలియదని చెప్పారు. గతంలో టికెట్లు ఇవ్వలేని వారికి ప్రత్యామ్నాయ పదవులు జగన్ అప్పగించారన్నారు. కావటి మనోహరనాయుడికి పెదకూరపాడు టికెట్టు ఇవ్వలేకపోతే అతడికి గుంటూరు మేయర్‌గా అవకాశం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. లేళ్ల అప్పిరెడ్డి, మర్రి రాజశేఖర్‌లకు ఎమ్మెల్సీ పదవులు అప్పగించారన్నారు. హెనీ క్రిస్టినాను జెడ్పీ ఛైర్‌పర్సన్‌గా చేయటం జరిగిందన్నారు. మాట ఇస్తే మాట మీద నిలబడే వ్యక్తి సీఎం జగన్ అన్నారు. పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు ఇప్పటి నుంచే కష్టపడి పనిచేయాలని కోరారు.


మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

గ్రామాల్లో అల్లర్లు సృష్టించేందుకు చంద్రబాబు కుట్ర

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వచ్చినట్లు చంద్రబాబు, లోకేష్ కలలు కంటున్నారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు విమర్శించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. మూడు ఎమ్మెల్సీలు గెలవగానే గ్రామాల్లో ఫ్లెక్సీలు చింపడం, గొడవలను ప్రేరేపించడం, అల్లర్లు సృష్టించి రాజకీయ లబ్ధి పొందేందుకు నీచ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. 175 నియోజకవర్గాల్లో సింగిల్‌గా పోటీ చేసే దమ్ము, ధైర్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే ఉందని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలుచేస్తున్న ఘనత తమదే అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో వినుకొండ నియోజకవర్గాన్ని గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు గ్రామాల్లో ఫ్లెక్సీలు చించడం, గొడవలు సృష్టించడం, తిరునాళ్లకు ప్రభల విషయంలో అల్లర్లు చేయడం, అభివృద్ధి పనులపై కోర్టుల్లో కేసులు వేయడం తప్ప వినుకొండ ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కూడా తమ హయాంలోనే నిధులు మంజూరైనట్లు చెప్పుకోవడం జీవీ దిగజారుడుతనానికి నిదర్శమన్నారు. యార్డు ఛైర్మన్ బి.వెంకటేశ్వర్లుయాదవ్, ఈపూరు మండల కన్వీనర్ కె.దేవరాజ్, నూజెండ్ల కన్వీనర్ ఎస్.నాగిరెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు జి.స్వెనోమ్ పాల్గొన్నారు.



సీఎం జగన్ మహిళా పక్షపాతి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



మాచర్ల: రాష్ట్రంలో లక్షలాది డ్వాక్రా కుటుంబాలకు వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా మేలు చేస్తూ గొప్ప మనసుతో మానవత్వాన్ని ప్రదర్శిస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్ రెడ్డిదేనని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐదు మండలాలలో వేలాదిమంది మహిళలకు ఈ మూడు విడతలలో రూ.121.33 కోట్లు లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. మాచర్ల, మాచర్ల అర్బన్, దుర్గి, కారంపూడి, వెల్దుర్తి, రెంటచింతల లో మొదటి విడత రూ.40.24కోట్లు, రెండవ విడత రూ.40.26, మూడో విడత రూ.40.43కోట్లు నేరుగా మహిళ డ్వాక్రా ఖాతాలలో అందజేసినట్లు తెలిపారు. ఆయా సచివాలయాల పరిధిలో మూడు విడతలుగా ప్రతి డ్వాక్రా మహిళలకు సంక్షేమ పథకాలు అందించటంతో పాటు వైఎస్సార్ ఆసరా ద్వారా నియోజకవర్గంలోని వేలాది మంది మహిళ లకు మేలు చేస్తూ వారి కుటుంబాలలో అభివృద్ధి చేస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. పేద మహిళలతోపాటు, అన్నీ వర్గాలకు మేలు చేసే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మరోసారి ఆశీస్సులందించాలని ఆకాంక్షించారు. లబ్ధిదారులందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గంజాయి స్వాధీనం



గురజాల:గంజాయి సాగు చేసి విక్రయిస్తున్న ఇరువురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సెబ్ సీఐ కొండారెడ్డి సూచించారు. మండల పరిధిలోని దైద గ్రామంలో గంజాయి సాగు చేస్తున్నారనే ముందస్తు సమాచారం రావడంతో శనివారం తెల్లవారుజామున సెబ్ అధికారులు దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన బి అమరానాయక్, ఎల్ శ్రీనునాయక్‌ల పొలంలో తనిఖీలు నిర్వహించారు. మిరప పంటలో నాలుగు గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు గుర్తించారు. తనిఖీలు నిర్వహించగా 10 కేజీలు గంజాయి, 10 కేజీలు బరువు గల గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకున్నారు. ఇరువురి అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

కలెక్టరు వారి కార్యాలయము, గుంటూరు జిల్లా

నోటిఫికేషన్ సంఖ్య - 01/2023 (ఆర్.సి.నెం.981/2023/బి3)

షెడ్యూల్డ్ కులముల / షెడ్యూల్డ్ తెగల బ్యాక్ లాగ్ రిక్రూట్ మెంటు - గుంటూరు జిల్లా

పూర్వపు ఉమ్మడి గుంటూరు జిల్లా (Erstwhile Guntur District) లో షెడ్యూల్డ్ కులముల / షెడ్యూల్డ్ తెగల బ్యాక్ లాగ్ ఖాళీల భర్తీ కొరకు ఆన్‌లైన్ లో దరఖాస్తులను ఆహ్వానించటమైనది. ఆసక్తి గల అభ్యర్థులు https://www.gunturap.in/2023 వెబ్ సైటును సందర్శించి అప్లికేషన్ ఫారము, కావలసిన విద్యార్హతలు మొదలగు అన్ని వివరములు తెలుసుకొనగలరు మరియు వెబ్ సైటు లో ఉన్న సవివరమైన నోటిఫికేషన్ ను చూసి ఆన్‌లైన్‌లో తమ అర్హతకు తగినవిధముగా దరఖాస్తు చేసుకొనవలసినదిగా కోరడమైనది.

ప్రదేశము: గుంటూరు — సం/- ఎం.వేణు గోపాల్ రెడ్డి నోడల్ అధికారి మరియు జిల్లా కలెక్టరు, మరియు ఛైర్మన్, జిల్లా సెలక్షన్ కమిటీ, గుంటూరు

తేది: 25.03.2023.

వినుకొండ పురపాలక సంఘం
బహిరంగ వేలం ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 144/2023/ఎ2 — తేది.23-03-2023

వినుకొండ పురపాలక సంఘ పరిధిలోని నరసరావుపేట రోడ్డు నందలి మునిసిపల్ ఖాళీ స్థలము సర్వే నెం. 389/1ఎ, 400, 401/1 నందు వినుకొండ మునిసిపల్ కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ ను గుడ్‌విల్ పద్ధతిపై నిర్మాణం చేయుటకు ప్రభుత్వం వారు జి.ఓ.ఆర్.టి.నెం. 105, యం.ఎ.యు.డి(ఐ1) డిపార్ట్‌మెంట్, తేది.15.02.2023 ద్వారా పరిపాలనా అనుమతి ఉత్తర్వులు జారీ చేసియున్నారు. అందుపై ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ యం.యస్.నెం.21,యం. ఎ.యు.డి (ఐ1) డిపార్ట్‌మెంట్, తేది. 18.01.2013 మేరకు గుడ్‌విల్ లీజ్ నియమ నిబంధనలు ననుసరించి రాబడిన మద్దతు ధరపై మరియు వేలము షరతులకు లోబడి వేలము నిర్వహించుటకు గాను వినుకొండ పురపాలక సంఘ కౌన్సిల్ వారు తీర్మానం నెం. 867, తేది. 04. 03. 2023 ద్వారా ఆమోదించియున్నారు. సదరు వేలము నోటిఫికేషన్ పల్నాడు జిల్లా గజిట్ నందు నెం.10/2023, తేది. 07.03.2023 మేరకు నోటిఫై చేయబడినందున గుడ్‌విల్ ప్రాతిపదికపై నిర్మించు షాపు రూములకు ఈ దిగువ తెలిపిన విధముగా బహిరంగ వేలము ది. 11.04.2023న ఉదయం గం॥ 10.30ని॥ల నుండి నరసరావుపేట రోడ్‌లోని మునిసిపల్ ఖాళీస్థలము నందు నిర్వహించబడును.

వినుకొండ మునిసిపల్ కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్

బ్లాక్ వివరములు	షాపు మొత్తం వైశాల్యం చ॥ అ॥	గుడ్‌విల్ పద్ధతిపై వేలము నిర్వహించుటకు నిర్ణయించిన షాపు 1కి మద్దతు ధర (నాన్ రిఫండబుల్)	ప్రథమ ధరావత్తు (ఒక్కొక్క షాపునకు)	సాల్వెన్సీ మొత్తము (ఒక్కొక్క షాపునకు)
బ్లాక్ నెం. 1 (1 నుండి 16 షాపులు)	373.18	రూ.12,96,800/-	రూ.1,00,000/-	రూ.4,00,000/-
బ్లాక్ నెం. 2 (1 నుండి 16 షాపులు)	373.18	రూ.12,96,800/-	రూ.1,00,000/-	రూ.4,00,000/-
బ్లాక్ నెం. 3 (1 నుండి 16 షాపులు)	373.18	రూ.12,96,800/-	రూ.1,00,000/-	రూ.4,00,000/-
బ్లాక్ నెం. 4 (1 నుండి 16 షాపులు)	373.18	రూ.12,96,800/-	రూ.1,00,000/-	రూ.4,00,000/-
బ్లాక్ నెం. 5 (1 నుండి 65 షాపులు)	181.85	రూ.5,83,370/-	రూ.1,00,000/-	రూ.2,00,000/-
బ్లాక్ నెం. 5 (66 నుండి 74 షాపులు)	280.63	రూ.12,99,116/-	రూ.1,00,000/-	రూ.4,00,000/-
బ్లాక్ నెం. 6 (1 నుండి 32 షాపులు)	373.18	రూ.12,65,827/-	రూ.1,00,000/-	రూ.4,00,000/-
బ్లాక్ నెం. 7 (1 నుండి 32 షాపులు)	373.18	రూ.12,65,627/-	రూ.1,00,000/-	రూ.4,00,000/-
బ్లాక్ నెం. 8 (1 నుండి 22 షాపులు)	332.70	రూ.14,31,784/-	రూ.1,00,000/-	రూ.5,00,000/-
బ్లాక్ నెం. 9 (1 నుండి 22 షాపులు)	332.70	రూ.14,31,784/-	రూ.1,00,000/-	రూ.5,00,000/-

బ్లాక్ నెం. 1, 2, 3 & 4 లకు రిజర్వేషన్ కేటగిరి వారిగా కేటాయించిన షాపు నెం.లు :
జనరల్-3,4,5,6,9,10,11,13,14&15 — యస్.సి- 2&7యస్.టి- 8
యస్.హెచ్.ఐ/బి.యల్.యఫ్- 1&12 — (బి.సి) నాయి బ్రాహ్మణ/వాషర్‌మెన్ - 16
నెలసరి అద్దె : జనరల్ మరియు (బి.సి) నాయి బ్రాహ్మణ షాపులకు - రూ.5,600/-లు
యస్.సి మరియు యస్.టి షాపులకు-రూ.2,800/-లు

బ్లాక్ నెం. 5లకు రిజర్వేషన్ కేటగిరి వారిగా కేటాయించిన షాపు నెం.లు :
జనరల్ - 3,4,5,9,10,11,13,14,15,18,19,21,23,24,26,28,30,31,32,35,36,37,38,39 40,42,43,44,46,48,49,50,51,53,57,59,60,61,63,64,67,68,69,70,73&74
యస్.సి- 2,7,16,22,27,41,47,52,62,66&72 — యస్.టి- 8,25,33&58
పి.హెచ్.సి - 6&56 — యస్.హెచ్.ఐ/బి.యల్.యఫ్ - 1,12,17,34,55,65&71
(బి.సి) నాయి బ్రాహ్మణ- 20&45 (బి.సి) వాషర్‌మెన్ - 29&54
నెలసరి అద్దె షాపు నెం. (1 నుండి 65 షాపులు) - జనరల్ మరియు (బి.సి) నాయి బ్రాహ్మణ/వాషర్‌మెన్ షాపులకు - రూ.2,500/-లు
యస్.సి, యస్.టి మరియు పి.హెచ్.సి షాపులకు- రూ. 1,300/-లు
నెలసరి అద్దె షాపు నెం. (66 నుండి 74 షాపులు) - జనరల్ మరియు (బి.సి) నాయి బ్రాహ్మణ షాపులకు - రూ.5,400/-లు
యస్.సి, యస్.టి మరియు పి.హెచ్.సి షాపులకు - రూ.2,700/-లు

బ్లాక్ నెం. 6 & 7లకు రిజర్వేషన్ కేటగిరి వారిగా కేటాయించిన షాపు నెం.లు :
జనరల్ - 3,4,5,9,10,11,13,14,15,18,19,21,23,24,26,28,30,31&32
యస్.సి- 2,7,16,22&27 — యస్.టి- 8&25 — పి.హెచ్.సి- 6
యస్.హెచ్.ఐ/బి.యల్.యఫ్- 1,12&17 — (బి.సి) నాయి బ్రాహ్మణ - 20
(బి.సి) వాషర్‌మెన్ - 29
నెలసరి అద్దె-జనరల్ మరియు (బి.సి) నాయి బ్రాహ్మణ/వాషర్‌మెన్ షాపులకు రూ. 5,700/-లు
యస్.సి, యస్.టి మరియు పి.హెచ్.సి షాపులకు-రూ. 2,900/-లు

బ్లాక్ నెం. 8&9లకు రిజర్వేషన్ కేటగిరి వారిగా కేటాయించిన షాపు నెం.లు :
జనరల్ - 3,4,5,9,10,11,13,14,15,17,18,19,21&22 — యస్.సి - 2,7&16
యస్.టి - 8 — పి.హెచ్.సి- 6 — యస్.హెచ్.ఐ/బి.యల్.యఫ్- 1&12
(బి.సి) నాయి బ్రాహ్మణ / వాషర్‌మెన్ - 20
నెలసరి అద్దె-జనరల్ మరియు (బి.సి)నాయి బ్రాహ్మణ /వాషర్‌మెన్ షాపులకు-రూ.6,100/-లు
యస్.సి, యస్.టి మరియు పి.హెచ్.సి షాపులకు - రూ. 3,100/-లు

షరతులు :-
*వేలము నందు పాల్గొను వారు ప్రథమ ధరావత్తు మునిసిపల్ కమీషనరు, వినుకొండ వారి పేరిట ఒక్కొక్క షాపునకు రూ. 1,00,000/-లు డి.డి/ నగదు రూపములో వేలము నిర్వహించుటకు కనీసం 1 గంట ముందు సమర్పించవలెను. * డిమాండు డ్రాఫ్టుతో పాటు సాల్వెన్సీ సర్టిఫికేట్ కనీసం 1 గంట ముందు సమర్పించవలెను. సాల్వెన్సీ సర్టిఫికెట్ లేని యెడల పైన పేర్కొన్న సాల్వెన్సీ మొత్తమును నగదు రూపములో చెల్లించవలెను. *వేలము నందు మద్దతు ధర పై హెచ్చు పాట పాడిన గుత్తదారుని డి.డి/నగదు మాత్రమే కౌన్సిల్ వారి ఆమోదము పొందిన తదుపరి మునిసిపల్ ఖజానాకు చెల్లించబడును. వేలము పాట నందు మద్దతు ధరపై హెచ్చుపాట పాడిన మొత్తమును ముందుగా చెల్లించియున్న ప్రథమ ధరావత్తు రూ.1,00,000/-ను మినహాయించి మిగిలిన మొత్తమును 3 విడతలుగా గజిట్ షరతులకు లోబడి చెల్లింపువేయవలయును. వేలము పాట నందు పాల్గొని పాటరాని వారికి తక్షణమే వారు దాఖలు చేసిన ధరావత్తును వాపసు చేయబడును. * వేలము నందు పాల్గొను వారు ఇంటి పన్నులు, నీటి కుళాయి బాకీలు వినుకొండ పురపాలక సంఘమునకు ఎటువంటి బకాయి లేకుండా చెల్లించి ఉండవలెను. * వేలం నందు పాల్గొను వారు లీజు గెజిట్ లోని షరతులకు బద్ధులై ఉండవలెను. * వేలము వాయిదా వేయుటకు మరియు రద్దు పరచుటకు కమీషనరు గారికి పూర్తి అధికారము కలదు. బహిరంగ వేలము ది. 11.04.2023వ తేదీ మంగళవారం ఉ॥10.30ల నుండి ప్రారంభమగును. వేలము పూర్తికాని పక్షములో మరుసటి పనిదినములలో బహిరంగ వేలము పాటలు కొనసాగించబడును. *ఇతర సమాచారము కొరకు కార్యాలయ పనివేళలలో ఉ.గం.10.00 నుండి సా.గం. 5.00 లోపు పురపాలక సంఘ కార్యాలయ రెవిన్యూ విభాగం నందు సంప్రదించగలరు.

సం/- వి. శ్రీనివాసులు
కమీషనరు, వినుకొండ పురపాలక సంఘం